



ప్రధాని మోడీ సభకు భారీగా ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

మోడీ గో బ్యాక్

జిల్లాలో ప్రధాని పర్యటన నేపథ్యంలో 'మోడీ గో బ్యాక్' అంటూ వామపక్ష నాయకులు నినదించారు. జిల్లావ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆపాలి, ప్రత్యేక హోదా అమలు చేయాలి, కడప ఉక్కు నిర్మాణం చేపట్టి యువతకు ఉపాధి కల్పించాలంటూ నినాదాలు చేశారు. విభజన హామీలు అమలు చేయని మోడీ కర్నూలు పర్యటన దేనికోసమని వామపక్ష పార్టీల నాయకులు ప్రశ్నించారు.

- కర్నూలులో వామపక్షాల నిరసన ప్రదర్శన
- జిల్లావ్యాప్తంగా నిరసనలు
- హామీలు అమలు చేయని మోడీ పర్యటన దేని కోసం : వామపక్ష నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్/కలెక్టరేట్

జిల్లాలో ప్రధాని పర్యటన నేపథ్యంలో 'మోడీ గో బ్యాక్' అంటూ వామపక్ష నాయకులు నినదించారు. జిల్లావ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. బుధవారం కర్నూలు నగరంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. జిల్లా పరిషత్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన రాజ్‌విహార్, బుధవారపేట మీదుగా కలెక్టరేట్ వరకూ సాగింది. వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు నల్ల జెండాలు, నల్ల చొక్కాలు, నల్ల రిబ్బన్లు, ఫ్లకార్డులతో ప్రదర్శనలో పాల్గొన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మోడీ గో బ్యాక్, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆపాలి, ప్రత్యేక హోదా అమలు చేయాలి, కడప ఉక్కు నిర్మాణం చేపట్టి యువతకు ఉపాధి కల్పించాలంటూ నినాదాలు చేశారు. విభజన హామీలు అమలు చేయని మోడీ కర్నూలు పర్యటన దేనికోసమని వామపక్ష పార్టీల నాయకులు ప్రశ్నించారు. ప్రదర్శన అనంతరం కలెక్టరేట్ వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ అధ్యక్షతన నిర్వహించిన నిరసనలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడారు. జిఎస్‌టి పండగ కాదని, దండగని అన్నారు. ఏం వెలగబెట్టారని జిఎస్‌టి పండగ చేసుకుంటున్నారని ప్రశ్నించారు. వెనకబడిన జిల్లాలకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ ఇస్తామని మోసం చేశారన్నారు. ఉల్లి, పత్తి, టమోటా రైతులు నష్టపోతున్నారని, జిల్లాలో ఉపాధి లేక వలసలు పోయి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, ఇక్కడ మాత్రం ఇతర రాష్ట్రాల వారితో పని చేయించుకుంటున్నారని తెలిపారు. ఆదోని టెక్స్‌టైల్ పార్క్, పత్తికొండ జ్యూస్ ఫ్యాక్టరీ ఏమయ్యాయని ప్రశ్నించారు. పరిశ్రమలతో ఇక్కడున్న వారికి ఎంత మందికి ఉపాధి ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. కర్నూలుకు చెందిన మంత్రి టిజి.భరత్ అసెంబ్లీలో ఈ జిల్లా ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నిలకు సమాధనంగా మాట్లాడుతూ పరిశ్రమలకు భూమిలిచ్చామని, ఒక్క ఉద్యోగం కూడా రాలేదని చెప్పారని గుర్తు చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య మాట్లాడుతూ... ఒకే దేశం ఒకే పన్ను అని జిఎస్‌టి తీసుకొచ్చారని, సెంట్రల్, స్టేట్ జిఎస్‌టి అని విభజించారని తెలిపారు. జిఎస్‌టి వల్ల చిన్న వ్యాపారస్తులపై భారం పడిందన్నారు.



మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ కర్నూలు నగరంలో భారీ ప్రదర్శన నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు

ఇప్పుడు తగ్గించామని చెబుతున్నా నిత్యావసరాల ధరలు తగ్గలేదన్నారు. అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తామని చెప్పిన మోడీ ధరలు తగ్గించకపోగా పెంచుతున్నారని తెలిపారు. ఎస్‌యుసిఐ రాష్ట్ర నాయకులు రాఘవేంద్ర మాట్లాడుతూ మోడీ పర్యటన పేరుతో కోట్ల ప్రజాధనం వృధా చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న మోడీ రాష్ట్రంలో పర్యటించేందుకు అర్హుడు కాదన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మల్లికార్జున మాట్లాడుతూ విభజన హామీలు అమలు చేయని మోడీ పర్యటన దేనికోసమని ప్రశ్నించారు. కలెక్టరేట్ వద్ద ప్రధాని అపాయింట్‌మెంట్ కోసం సుగాలి ప్రీతి తల్లి చేస్తున్న దీక్షకు వి.శ్రీనివాసరావు మద్దతు ప్రకటించారు. నిరసన ప్రదర్శనలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, కెవి.నారాయణ, జి.రామకృష్ణ, ఎమ్‌డి.ఆనంద్‌బాబు, టి.రాముడు, నగర కార్యదర్శి రాజశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, సహాయ కార్యదర్శులు లెనిన్ బాబు, మునెప్ప, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు నాగరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

నేడు జిల్లాకు ప్రధాని రాక

- శ్రీశైలంలో మల్లన్న దర్శనం.. కర్నూలు వద్ద జిఎస్‌టిపై భారీ బహిరంగ సభ
- రూ.13 వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభాలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. రూ.13వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభాలు చేయనున్నారు. ఢిల్లీ నుంచి విమానంలో ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో సున్నిపెంట హెలిప్యాడ్‌కు చేరుకుని రోడ్డు మార్గం ద్వారా శ్రీశైలం చేరుకుని భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా నన్నూరు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుని రాగమయూరి వద్ద ఏర్పాటు చేసిన సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ సభలో ప్రధాని పాల్గొంటారు. ఆ సభ నుంచి పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసి పూర్తయిన పలు ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారు. కర్నూలులో రూ.2,886 కోట్లతో అదనపు పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి ప్రాజెక్టులకు, కర్నూలు జిల్లా ఓర్వకల్లులో రూ.2,786 కోట్లతో పారిశ్రామిక కేంద్రంకు శంకుస్థాపన చేయనున్నారు. మోడీ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌తో పాటు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పాల్గొననున్నారు. మోడీ పర్యటనకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. 7500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. బహిరంగ సభ కోసం 3 లక్షల మందిని సమీకరిస్తున్నారు. అందు కోసం 3500 బస్సులను వినియోగిస్తున్నారు. 400 ఎకరాల్లో బహిరంగ సభ వేదిక, పార్కింగ్ ఏర్పాట్లను చేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో కర్నూలు మీదుగా వెళ్లే వాహనాలను ఇతర మార్గాల్లో మళ్లించనున్నారు.

ట్రాఫిక్ మళ్లింపు ఇలా..

- కడప నుండి కర్నూలు మీదుగా హైదరాబాదు వైపుకు వెళ్లే వాహనాలు పాణ్యం, గడివేముల, మిడ్తూరు, బ్రాహ్మణ కొట్కూరు, కోల్లబాపురం, పూడూరు, అలంపూర్ బ్రిడ్జి, అలంపూర్ చౌరస్తా నుండి హైదరాబాదు వైపు వెళ్లాలి. కర్నూలు వచ్చే వాహనాలు కూడా అదే మార్గంలో ఆలంపూర్ చౌరస్తా నుంచి రావాలి.
- నంద్యాల నుండి బెంగళూరు వైపు వెళ్ళే వాహనాలు పాణ్యం, బనగానపల్లె, ఎన్.రాచర్ల, డోన్ మీదుగా బెంగళూరు వెళ్లాలి. లేదా పాణ్యం, తమ్మ రాజుపల్లె, బేతంచెర్ల, డోన్ మీదుగా వెళ్లచ్చు. లేదా సోమయాజుల పల్లె, బేతంచెర్ల, డోన్ మీదుగా కూడా వెళ్లచ్చు.
- శ్రీశైలం నుండి కర్నూలు మీదుగా అనంతపురం వైపు వెళ్ళు వాహనాలు ఆత్మకూరు నుండి బండి ఆత్మకూరు, పాణ్యం, బనగానపల్లె, ఎన్.రాచర్ల, డోన్, అనంతపురం మీదుగా వెళ్లాలి.
- ఆత్మకూరు నుండి బళ్ళారి వైపు వెళ్ళు వాహనాలు ఆత్మకూరు నుంచి బ్రాహ్మణకొట్కూరు, కోల్లబాపురం, పూడూరు, ఆలంపూర్ బ్రిడ్జి ఆలంపూర్ చౌరస్తా, శాంతినగర్, బళ్ళారి వెళ్లాలి.
- అనంతపురం నుండి హైదరాబాదు వైపు వెళ్ళు వాహనాలు. గుత్తి నుండి జొన్నగిరి, తుగ్గలి, పత్తికొండ, ఆస్పరి, ఆదోని, మంత్రాలయం, మాధవరం, రాయచూరు, హైదరాబాదు మీదుగా వెళ్లాలి. లేదా గుత్తి – జొన్నగిరి, తుగ్గలి, పత్తికొండ, ఆస్పరి, ఆదోని, ఎమ్మిగనూరు, నందవరం, నాగలదిన్నె, ఐజ, హైదరాబాదు మీదుగా వెళ్లచ్చు.
- అనంతపురం నుండి నంద్యాల వైపు వైపు వెళ్ళు వాహనాలు ప్యాపిలి, ఎన్.రాచర్ల, బనగానపల్లె, పాణ్యం మీదుగా వెళ్లాలి.
- నంద్యాల నుండి కర్నూలు వైపు వెళ్ళే వాహనాలు తమ్మరాజుపల్లి, బేతంచెర్ల, డోన్ మీదుగా లేదా తమ్మరాజుపల్లి, కాల్వబుగ్గ, ఎంబాయి, రామళ్లకోట, వెల్దుర్తి మీదుగా వెళ్లాలి.
- ఓర్వకల్లు నుండి హైదరాబాదు వైపు వెళ్ళే వాహనాలు కన్నమడకల, చౌట్కూరు, కడుమూరు, మిడ్తూరు, నందికొట్కూరు, బ్రాహ్మణకొట్కూరు, ఎల్లమ్మగుడి, పడిదెంపాడు, పూడూరు, ర్యాలంపాడు, ఆలంపూరు మీదుగా వెళ్లాలి.

జిల్లాపై మోడీ కనికరం చూపేనా..?

- జిల్లాను వేధిస్తున్న అనేక సమస్యలు - నేడు జిల్లాలో ప్రధాని మోడీ పర్యటన

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లాలో ఏళ్ల కాలంగా సమస్యలు తిష్ట వేశాయి. దీంతో జిల్లా వాసులకు అనేక తిప్పలు తప్పడం లేదు. గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాపై మోడీ కనికరం చూపి వరాలివ్వాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, జిల్లా నాయకులు అందుకు చొరవ తీసుకోవాలని జిల్లా వాసులు కోరుతున్నారు...

రైళ్లు, రైల్వే లైన్లపై ఆశ

కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ నుంచి విజయవాడ మీదుగా మచిలీపట్నం వరకూ గతంలో రైలు ఉండగా దాన్ని రద్దు చేశారు. దాన్ని తిరిగి నడపాలన్న డిమాండ్ ప్రజల నుంచి వ్యక్తం అవుతోంది. కాచిగూడ నుంచి గుంటూరుకు నడిచే ఎక్స్‌ప్రెస్ రైలును విజయవాడ వరకూ పొడిగించాలన్న ప్రజల ఆకాంక్ష నెరవేరలేదు. కర్నూలు నుంచి నంద్యాలకు వెళ్లాలంటే డోన్ మీదుగా వెళ్లాల్సి వస్తుండటంతో సమయం ఎక్కువ పడుతోంది. కర్నూలు నుంచి ఓర్వకల్లు, పాణ్యం మీదుగా నంద్యాలకు కొత్తగా రైల్వే లైన్ వేస్తే ప్రయాణ సమయం తగ్గిపోనుంది. జిల్లాలోని పుణ్యక్షేత్రాలను కలిపేలా మంత్రాలయం కర్నూలు – శ్రీశైలం కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఎన్నో ఏళ్లుగా ఉంది.

కోచ్ ఫ్యాక్టరీ ముందుకు సాగేనా..?



కర్నూలు సమీపంలో ఏర్పాటు చేయనున్న రైల్వే కోచ్ తయారీ ఫ్యాక్టరీకి కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు శూన్యమే. మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని అలంపూర్ రోడ్లు, కర్నూలు జిల్లా పరిధిలోని ఇ.తాంద్రపాడు, పంచలింగాల పరిధిలో ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రూ.562 కోట్లతో 123 ఎకరాల్లో దాని ఏర్పాటు పనులను ప్రారంభించారు. అవసరమైన స్థాయిలో నిధులు కేటాయించకపోవడంతో ఈ రైల్వే కోచ్ ఫాక్టరీ పనులు ముందుకు సాగడం లేదు.

తప్పని వలస వెతలు..

ఏళ్లు గడుస్తున్నా జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో వలస వెతలు తప్పడం లేదు. ఉన్న ఊర్లో ఉపాధి లేకపోవడంతో పొట్ట చేతపట్టుకుని ఇతర పట్టణాలకు, నగరాలకు తరలిపోతున్నారు. కోసిగి, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, హొళగుంద, ఆలూరు, కోడుమూరు మండలాల నుంచి ఈ ఏడాది కూడా వలసలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ, బెంగళూరు, గుంటూరు, ముంబైలకు తరలివెళ్లారు. కోసిగి మండలంలో అత్యధికంగా 6వేల కుటుంబాలు వలస బాట పట్టాయి. ఉపాధి పనుల్లో సరైన కూలి దక్కకపోవడంతోనే వలస వెళ్తున్నట్లు వలసదారులు చెబుతున్నారు.

ఉత్తిపోతలుగానే వేదవతి ఎత్తిపోతలు

కరువుకు నిలయమైన ఆలూరు ప్రాంతంలో పొలాలు పచ్చబడాలన్న ఉద్దేశంతో వేదవతి నది పరిధిలో నిర్మించిన ఎత్తిపోతలు ఉత్తిపోతలుగా మారాయి. వేదవతి నది పరిధిలో అమృతాపురం, జె.హొసళ్లి , సిద్ధాపురం వద్ద మూడు ఎత్తిపోతల పథకాలు నిర్మించారు. 2008 లో మంత్రి మారెప్ప హయాంలో వీటిని చేపట్టారు. నిర్వహణలో లోపాలు అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంతో పథకాలు ఏడాదికే నిరుపయోగంగా మారాయి.

సమస్యలకు నిలయంగా జిల్లా కేంద్రం

జిల్లా కేంద్రం పలు సమస్యలకు నిలయంగా మారింది. శివారు కాలనీలకు తాగునీటి సమస్య పట్టిపీడిస్తోంది. కల్లూరుతో పాటు నూతనంగా నగర పాలక సంస్థ పరిధిలోకి వచ్చి చేరిన గ్రామాలలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో కూడా రెండు, మూడు రోజులకు ఒక సారి నీటిని వదులుతున్నారు. నగరంలోని చాలా ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా మారింది. ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తోంది. వర్షాలు వస్తే మురుగు నీరు నేలపై పారుతున్నాయి. నగర జనాభాకు అనుగుణంగా పారిశుధ్య కార్మికులు లేకపోవడంతోనే ఈ సమస్య నెలకొంది.

సాగు, తాగునీటికి తిప్పలే

ఆలూరు నియోజకవర్గంలో రైతులు వర్షాధారంపై ఆధారపడి జీవిస్తారు. సాగు నీరు లేక పోవడం, సకాలంలో వర్షాలు లేక రైతులు, వ్యవసాయ కార్మికులు ఎక్కువగా సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారు. తాగు నీటి కోసం ఎల్ఎల్‌సి, హెచ్ఎల్‌సి నుండి ఎత్తిపోతల ద్వారా నియోజకవర్గ ప్రజలకు తాగునీరు అందుతుంది. వర్షాకాలంలో వారానికి ఒకసారి, వేసవిలో 15 రోజుల నుండి 20 రోజులకు నీరు అందిస్తారు. నీటి సమస్య పరిష్కారానికి వామపక్షాల పోరాటంతో చిప్పగిరి మండలంలో 2008లో నగరడోన రిజర్వాయర్‌కు వైఎస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసి వదిలేశారు. దానితో పాటు హాళహర్వి మండలంలోని వేదవతి రిజర్వాయర్ పూర్తి అయితే నియోజకవర్గంలో సాగు, తాగు నీటి సమస్య పరిష్కారం అవుతుంది.


బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ ఇవ్వాలి

- హైకోర్టు బెంచ్ వెంటనే ఏర్పాటు చేయాలి-ప్రధానికి డాక్టర్ శంకర్‌శర్మ విజ్ఞప్తి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



రాయలసీమకు బుందేలుఖండ్ తరహా ప్యాకేజి ఇవ్వాలని, కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని, మెట్రో పాలిటన్ సిటీగా కొన్ని ప్రాంతాలను కలిపి అభివృద్ధి చేయాలని ప్రముఖగ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్‌శర్మ ప్రధాన మంత్రిని కోరారు. ఈనెల 16న కర్నూలుకు వస్తున్న ప్రధాన మంత్రి ఉమ్మడి ఎపి రాష్ట్ర పూర్వ రాజధాని అయిన కర్నూలు అభివృద్ధికి ప్రత్యేక దిశానిర్దేశం చేయాలని కోరారు. కెఎంసిని ఎయిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలన్నారు. కర్నూలు కార్పొరేషన్‌ను స్మార్ట్ సిటీగా ప్రకటించి నిధులు కేటాయించాలన్నారు. అండర్ డ్రాయనేజీకి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సూచలను చేయాలన్నారు. గోదావరి నుండి రాయలసీమ ప్రాంతానికి నీరు అందించాలన్నారు. సాగు, త్రాగు నీటి ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధికి లోకసభలో తీర్మానంచేసి అప్పుల రూపంలో కాకుండా ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు.



ఆస్పత్రిని పరిశీలిస్తున్న ప్రధాని పర్యటన ప్రత్యేకాధికారి వీరపాండ్యన్ , తదితరులు

తాత్కాలిక హెల్త్‌కేర్ ఆసుపత్రి ఏర్పాట్ల పరిశీలిన

ప్రధాని ప్రధాని పర్యటన ప్రత్యేకాధికారి వీరపాండ్యన్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా నన్నూరు టోల్ గేట్ దగ్గర రాగమయూరిలో సూపర్ జిఎస్‌టి మహాసభ ప్రాంగణం వేదిక వద్ద ఉన్న తాత్కాలిక హెల్త్‌కేర్ ఆసుపత్రి ఏర్పాట్లను సదుపాయాలను విద్యుత్ సౌకర్యాలు, వైద్య పరికరాలు, తాగునీటి సదుపాయం, మెడికల్ ఎక్విప్‌మెంట్ సదుపాయాలు వంటి అంశాలను సమన్వయం చేసి, అన్ని ఏర్పాట్లను ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్ ఐఎఎస్ అధికారి వీరపాండ్యన్ పరిశీలించారు. ఆసుపత్రి సూపరెండెంట్ పర్యవేక్షణలో జరుగుతున్న వైద్య సేవల పనులు సంతృప్తికరంగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి, ముఖ్య మంత్రి మహాసభ సందర్భంగా, వైద్య బృందం తరఫున అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, డా.రఘునందన్, కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్‌డాక్టర్ వెంకటేశ్వర్లు ఆసుపత్రి ఇంచార్జ్ సిఎస్ఆర్ఎం ఓ డాక్టర్ వెంకటరమణ, టిడిపి డాక్టర్స్ వింగ్ కమిటీ సభ్యులు, డాక్టర్ శివ ప్రసాద్, మాజీ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ సంజీవ్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ హిమబిందు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ కుమార్,పాల్గొన్నారు.

విధుల పట్ల అప్రమత్తత అవసరం

-ప్రణాళిక ప్రకారం సమన్వయంతో పని చేయాలి
- ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలి
- ప్రధాని పర్యటన ఏర్పాట్లపై డిజిపి హరీష్ కుమార్ గుప్తా

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఈనెల 16న కర్నూలులో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పర్యటన నేపథ్యంలో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. బుధవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో అడిషనల్ డిజి ఎన్.మధుసుధన్ రెడ్డి, ఐజి శ్రీకాంత్, డిఐజిలు కోయప్రవీణ్, గోపినాథ్‌జెట్టి, సెంథిల్‌కుమార్, సత్యయేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి, జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్‌తో కలిసి రాష్ట్ర డిజిజి సమీక్షా సమావేశం నిర్వహించారు. కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ప్రధాని పర్యటన మినిట్‌టు మినిట్ ప్రోగ్రామ్, రూట్‌మ్యాప్, రాగమయూరి బహిరంగ సభ, గూగుల్‌జియో మ్యాప్‌ను తెరపై చూపిస్తూ రాష్ట్ర డిజిపికి వివరించారు. ప్రధాని పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యల ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. బందోబస్తు విధులు నిర్వహించే ఐపిఎస్ అధికారులకు డిజిపి దిశా, నిర్దేశం చేశారు. ప్రధాని పర్యటనలో భద్రతా పరమైన అంశాలను అడిగి తెలుసుకున్నారు. క్రిందిస్థాయి పోలీసు సిబ్బందిని మానిటరింగ్ చేస్తూ బాగా పని చేయాలన్నారు. కేటాయించిన విధులలో అప్రమత్తంగా ఉండాలన్నారు. డిజిపి మాట్లాడుతూ...ప్రధాని పర్యటనలో ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రధాని పర్యటన సాఫీగా, ప్రశాంతంగా జరిగేలా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. సామాన్య ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. బహిరంగ సభకు ఎక్కడి నుండి ఎన్ని బస్సులు వస్తున్నాయనే ప్రతి విషయంపై అవగాహన ఉండాలన్నారు. గ్యాలరీలలో ఉండే క్రౌడ్ పట్ల సెక్టార్ ఇంఛార్జ్, ఐపిఎస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్ షో ఉన్నచోట బ్యారికేడ్స్ , రోప్ పార్టీలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అవసరం అయితే వాలంటీర్ల సహకారం తీసుకోవాలన్నారు. మ్యాన్ ప్యాక్‌లలో ఉన్న ఛానెల్‌ని ఇయర్ ఫోన్స్‌కు కనెక్ట్ చేసుకుని ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్‌కు పై అధికారులకు సమాచారం అందించాలన్నారు. రోడ్డు మార్గాలు, ట్రాఫిక్ మళ్లింపు, కాన్వాయ్‌లు, ఎయిర్ పోర్టు, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలు, బహిరంగ సభకు ఇరువైపుల అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా బస్సులు, ఆటోలు రోడ్డు పై ఆపకుండా ప్రక్కకు ఆపే విధంగా చూసుకోవాలన్నారు. అడిషనల్ డిజి ఎన్. మధుసుధన్ రెడ్డి మాట్లాడుతూ అవసరమైన చోట్ల, నన్నూరు టోల్ గేట్ దగ్గర అత్యవసరం అయితే పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రోడ్ షో ఉన్న చోట పబ్లిక్ గ్యాలరీలలో ముందు ఉన్న ప్రజలు లేచి నిలబడి గుమిగూడకుండా, వెనుక ఉన్న ఇతర ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా చూసుకోవాలన్నారు. బహిరంగ సభ వద్ద మఫ్టీ పోలీసులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వివిఐపిలు వెళ్లేంతవరకు ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. డిఐజీలు కోయ ప్రవీణ్, సత్యయేసు బాబు, గోపీనాథ్ జెట్టి , సెంథిల్ కుమార్, ఫకీరప్ప, సీతారాం, ఎస్పీలు విక్రాంత్ పాటిల్, జగదీష్, కృష్ణ కాంత్, షెల్కే నచికేత్ విశ్వనాథ్, దీపికా పాటిల్, కృష్ణకాంత్ పటేల్, సీతారాం, పరమేశ్వర్ రెడ్డి, చక్రవర్తి, శ్రీనివాసరావు, గంగాధర్‌రావు, ధీరజ్ కునుబిల్లి , దేవరాజ్, సుమిత్ సునీల్ , కమాండెంట్ ఆనంద్ రెడ్డి, ట్రైనీ ఐపిఎస్ అధికారులు, అడిషనల్ ఎస్‌పిలు, డిఎస్‌పిలు సమావేశంలో పాల్గొన్నారు.



- ప్రధాని పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న డిజిపి హరీష్ కుమార్ గుప్తా

50 శాతం సబ్సిడీతో పప్పుశనగ విత్తనం ఇవ్వాలి

-భూములు తీసుకున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి
-వ్యవసాయ శాఖ మంత్రికి ఎపి రైతుసంఘం వినతి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు జిల్లాలో పప్పుశనగ లక్ష ఎకరాలకు పైగా సాగు చేస్తారని , అనంతపురం పల్నాడు నంద్యాల నెల్లూరు తదితర రాష్ట్రంలో ఏడు జిల్లాలలో పప్పుశనగ సాగు చేసే రైతులకు 50 శాతం రాయితీతో విత్తనం ఇచ్చి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వి.కష్ణయ్య, కె.ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.రామకృష్ణ కర్నూలు మౌర్య ఇన్ హోటల్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ పప్పుశనగ పంటను రబిలో ఏడు జిల్లాలలో రైతులు సాగు చేస్తారని వారికి 50 శాతం సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బయట మార్కెట్లో క్వింటాలు రూ.6400 ఉండగా ప్రభుత్వం వ్యాపారస్తుల మేలుకొరకు రూ.7800 ధరకట్టి రూ.1950 సబ్సిడీ ఇస్తున్నట్లు చూపించడం రైతులకు అన్యాయం చేయడమేనని మంత్రి దష్టికి తీసుకువెళ్లారు. ఇప్పుడు ఇస్తున్న ధర ప్రకారం అయితే కేవలం సబ్సిడీ రూ.400 మాత్రమే ప్రభుత్వం ఇస్తుందని, దీనిని సవరించి 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని కోరారు. గత రబీలో పండిన పప్పు సెనగ పంట గోడౌన్లలో నిలువ అట్లే ఉన్నదని, వాటికి రూ.పదివేలు క్వింటాలకు ధర కట్టి కొనుగోలు చేయాలని కోరారు. కర్నూలు జిల్లాలో పరిశ్రమలకు, రిజర్వాయర్ నిర్మాణానికి , ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుండి పైప్లైన్ ద్వారా నీరును తీసుకపోతున్నారన్నారు. పైపులైను కొరకు భూములను తీసుకొని రైతులకు ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా చెల్లించ లేదన్నారు. ఖరీఫ్ సీజన్లో నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా రైతులకు అన్యాయం చేశారని తెలిపారు. పప్పుశనగ సమస్యపై , ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వెంటనే కలెక్టర్‌కు పంపి న్యాయం చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. మంత్రకిని కలిసిన వారిలో రైతు నాయకులు బి.వెంకటేశ్వర్లు, జి.మద్దిలేటి, జి. బుగ్గ రాముడు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ధర్మవరం రాఘవేంద్ర ఉన్నారు.



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న కృష్ణయ్య, రామకృష్ణ

ప్రధాని సభా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

సూపర్ జిఎస్‌టి–సూపర్ సేవింగ్స్ సభా ప్రాంగణాన్ని టిడిపి జిల్లా అధ్యక్షుడు పి తిక్కారెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శీనివాసరావుతో పాటు, పలువురు మంత్రులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లకు సంబంధించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. పరిశీలించిన వారిలో తెలుగుదేశం మంత్రులు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, మంత్రి కె.అచ్చెన్నాయుడు, ఎస్.సవిత, నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ బిటి.నాయుడు, డిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్, పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న తిక్కారెడ్డి, మంత్రులు



-వైసిపి సంతకాల సేకరణలోఎస్‌వి మోహన్ రెడ్డి , మేయర్ బివై.రామయ్య

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

-ప్రజా వైద్యాన్ని కాపాడే యుద్ధంలో వైసిపి ముందంజ
-కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలనే కూటమి కుట్రలకు చెక్ పెట్టేందుకు వైసిపి చేపట్టిన రచ్చబండ– కోటి సంతకాల ప్రజా ఉద్యమంను ఘనవిజయం చేసేందుకు అందరూ కలసికట్టుగా కృషి చేయాలని వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి. మోహన్ రెడ్డి, వైసిపి రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌వి. విజయ మనోహరి కోరారు. బుధవారం ఒకటో వార్డు కండేరిలో వైసిపి నేతలు, కార్యకర్తలతో కలిసి ఆయన సంతకాల సేకరించారు. ఎస్‌వి.మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా వైద్య వ్యవస్థను ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లనివ్వకూడదని అన్నారు. ప్రజా వైద్యాన్ని బలహీనపరచడం, ప్రైవేట్ కాపిటలిస్టుల చేతుల్లోకినెట్టడం చంద్రబాబు లక్ష్యమని అన్నారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండకట్టాలన్నారు. అధికారం కోసం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా ఇచ్చిన హామీలను అరకొరగా నెరవేర్చుతూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఎస్‌వి.విజయ మనోహరి, కర్నూల్ నగర మేయర్ బి వై .రామయ్య, ఒకటో వార్డు కార్పొరేటర్ పి షాషావలి, నగర వార్డు కార్పొరేటర్లు పార్టీ జిల్లా, రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలి

- ఎంపిడిఒ గీతావాణి

ప్రజాశక్తి - ఆస్పరి


ఆస్పరిలో మాట్లాడుతున్న ఎంపిడిఒ గీతా వాణి

ఆస్పరి ప్రాజెక్టులోని అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించి, ప్రభుత్వం అందించే సరుకులను సక్రమంగా అందించాలని ఎంపిడిఒ గీతావాణి, సిడిపిఒ మద్దమ్మ ఆదేశించారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆస్పరి ప్రాజెక్ట్ వారు పోషణ్ మహా కార్యక్రమాన్ని సర్పంచి మూలింటి రాధమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు చిరుధాన్యాలతో చేసిన వంటకాలను ప్రదర్శనలలో పెట్టారు. బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి, ఏడు నెలల పిల్లలకు ఎలాంటి పౌష్టికాహారం ఇవ్వాలన్న విషయాలు వివరించారు. సూపర్‌వైజర్లు పద్మావతి, సునీత పాల్గొన్నారు. **చిప్పగిరి**లోని అంగన్వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ ఈరమ్మ ఆధ్వర్యంలో 8వ రాష్ట్రీయ పోషణ్ మాసోత్సవాలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవాలని ఎంఇఒ సావిత్రమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఈరమ్మ సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గర్భిణులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండి ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించి ఆరోగ్య విషయాలను తెలుసుకోవాలని సూచించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించాలని తెలిపారు. హెల్త్ సూపర్‌వైజర్ చంద్రకళ, ఎంఎల్‌హెచ్‌పి నాయక్ పాల్గొన్నారు.

చిప్పగిరిలో


శ్రీమఠం హుండీ ఆదాయం రూ.4.27 కోట్లు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామి మఠం హుండీ ఆదాయం రూ.4.27 కోట్లు వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. ఈ నెలలో 29 రోజుల హుండీ ఆదాయాన్ని దేవదాయ శాఖ అధికారులు, శ్రీమఠం అధికారుల సమక్షంలో సేవాదారులతో కలిసి లెక్కించినట్లు తెలిపారు. స్వామి వారి దర్శనార్థమై దేశ నలుమూలల నుంచి వచ్చిన భక్తులు కానుకల రూపంలో హుండీలో వేసిన ఆదాయం నగదు రూపంలో రూ.4,27,09,103, బంగారం 121 గ్రాములు, వెండి 859 గ్రాములు వచ్చినట్లు తెలిపారు.

ఉద్యోగ కల్పనకు కృషి అభినందనీయం

- టిడిపి సీనియర్ నాయకులు గడ్డా ఫక్రుద్దీన్



ప్రజాశక్తి - ఆదోని

నిరుద్యోగులకు ఉపాధి కల్పన దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషి అభినందనీయమని టిడిపి సీనియర్ నాయకులు గడ్డా ఫక్రుద్దీన్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. విశాఖలో గూగుల్ క్లౌడ్ ఎఐ హబ్‌తో ఎంతోమందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కృషి ఫలితంగా, గూగుల్ క్లౌడ్ సంస్థ రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెడుతోందని తెలిపారు. ఈ పెట్టుబడులతో సుమారు 2 లక్షల కొత్త ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్ర సహకారం అవసరమని తెలిపారు. గురువారం కర్నూలులో జరిగే ప్రధాని మోడీ సభకు భారీగా తరలి రావాలని కోరారు.

మండలం నుంచి 20 బస్సులు

- ఎంపిడిఒ నూర్జహాన్

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జిల్లా పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసే బహిరంగ సభకు మండలం నుంచి 20 బస్సులు ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఒ నూర్జహాన్ తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్‌ఆర్‌ఇజిఎస్, వైకెపి శాఖల అధికారులతో ఏర్పాటు చేసి విధులను కేటాయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బహిరంగ సభను జయప్రదం చేసేందుకు వివిధ శాఖల అధికారులు, పొదుపు మహిళలు, ఎన్‌ఆర్‌ఇజిఎస్, వైకెపి కార్యాలయ సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. బస్సులో ప్రయాణికులకు టిఫిన్ భోజనం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఏపీవో భక్త వత్సలం, ఎపిఎం రాజశేఖర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిడిఒ నూర్జహాన్

గ్రంథాలయంపై నిర్లక్ష్యం..!

- శిథిలావస్థలో భవనం - సదుపాయాలూ కరువే..! - ఉనికిని కోల్పోతున్న వైనం

ప్రజాశక్తి - ఆదోని

విజ్ఞానానికి పుట్టినిల్లు లాంటి గ్రంథాలయాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ఎందరో నిరుద్యోగులకు విజ్ఞానాన్ని పంచి వారు ప్రయోజకులుగా మారేందుకు దోహదపడే గ్రంథాలయాలు పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆలనకు నోచుకోక ఉనికి కోల్పోయే ప్రమాదం నెలకొంది.

పట్టణంలోని పాత ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద ఉన్న గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరింది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సదుపాయాలతో భవనం నిర్మించి సదుపాయాలు కల్పించాలని పాఠకులు డిమాండ్ చేస్తున్నారు. గ్రంథాలయానికి నిత్యం 150 మంది వరకు పాఠకులు వస్తున్నారు. అందులో 50 మంది పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు. ఇక్కడ ప్రిపేర్ అయి ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానం పొందారు. ఇద్దరు కానిస్టేబుల్, ఉపాధ్యాయ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నియామకాల్లో స్థానం పొందారు. గ్రూప్ డి, రైల్వే ఉద్యోగాల కోసం ప్రిపేర్ అయ్యే వారి సంఖ్య పెరుగుతూనే ఉంది


శిథిలావస్థకు చేరిన గ్రంథాలయం

త్రుటిలో తప్పిన ప్రమాదం

పట్టణంలో గ్రంథాలయంగా కొనసాగుతున్న భవనాన్ని 1939లో నిర్మించారు. ఆ భవనం పైకప్పు పెచ్చులూడి పడుతోంది. ఇటీవల హాలులోని పైకప్పు పెచ్చులూడి పడింది. నిత్యం సందడిగా ఉండే భవనం ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. పెచ్చులూడి పడిన స్థానంలో ఎప్పుడూ తానే కూర్చొని చదువుకునేవాడినని పీరయ్య అనే నిరుద్యోగి తెలిపారు. ఆ సమయంలో లేకపోవడంతో ప్రమాదం తప్పిందని వాపోయారు. ఘటన విషయాన్ని సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు లిఖితపూర్వకంగా రాసి ఇచ్చినా స్పందన కరువైందని నిరుద్యోగులు తెలిపారు. గ్రంథాలయ ఉద్యోగులే సొంతంగా మరమ్మతులు చేయించి కొనసాగిస్తున్నారు.

సదుపాయాలు కరువు

గ్రంథాలయానికి వచ్చే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే వారికి ఇక్కడ కంప్యూటర్ల కొరత ఉంది. రెండు కంప్యూటర్లు మాత్రమే ఉన్నాయి. మరిన్ని కంప్యూటర్లు ఏర్పాటు చేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు. పోటీ పరీక్షల కోసం ప్రిపేర్ అయ్యే వారు, వృద్ధులు, విద్యార్థులు, మహిళలతో ఎప్పుడూ సందడిగా ఉంటుంది. అక్కడికి వచ్చే వారికి కుర్చీలు, బల్లలు, స్టడీ ఛైర్లు, ప్యాడ్ లేవు. అధికారుల నుంచి ప్రోత్సాహం లేకపోవడంతో ఉన్న కాడికి సర్దుకుంటున్నారు.

మరుగుదొడ్లు లేని పరిస్థితి

గ్రంథాలయానికి మహిళలు వస్తుంటారు. అవసరాలు తీర్చుకునేందుకు మరుగుదొడ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కనీసం మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేయలేని పరిస్థితుల్లో అధికారులు ఉన్నారు. విద్యార్థులు ఆరు బయటనే అవసరాలు తీర్చుకునే పరిస్థితి ఉంది. అధికారులు కనీసం సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం

- ఆశాజ్యోతి, గ్రంథాలయ అధికారి



గ్రంథాలయానికి భవన నిర్మాణం అవసరం ఉంది. కొత్త భవన నిర్మాణానికి మా శాఖాధికారులు సుముఖంగా ఉన్నారు. స్థలం లేకపోవడంతో పాత భవనంలోనే గ్రంథాలయం కొనసాగిస్తున్నాం. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పురాతన భవనం కావడంతో పెచ్చులూడి పడింది. ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ విషయాన్ని సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం. పెచ్చులూడి పడిన ప్రదేశంలో సొంతంగా మరమ్మతులు చేయించాం. నిర్మాణానికి 16 సెంట్ల స్థలం ఇస్తామని గతంలో మున్సిపల్ అధికారులు చెప్పారు. ఇంతవరకూ కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం ఉన్న భవనం స్థానంలోనే కొత్తగా నిర్మించాలని పాఠకులు, సందర్శకులు కోరుతున్నారు. అధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

ఇబ్బందులు పడుతున్నాం

- మహేష్, నిరుద్యోగి



కోచింగ్ సెంటర్లకు వెళ్లి చదువుకోలేని పరిస్థితి మాది. గ్రూపు-2కి ప్రిపేర్ అవుతున్నాను. సంతేకుడ్లూరు నుంచి ఉదయం వచ్చి సాయంత్రం వరకు ఇక్కడే ఉంటున్నాను. ఉదయం నుంచి చదివి అలసట వస్తుంది. విశ్రాంతి తీసుకునేందుకు కూడా సదుపాయాలు లేవు. మరుగుదొడ్లు లేక దుర్భర పరిస్థితి ఉంది. గ్రంథాలయానికి నిధులు కేటాయించి సదుపాయాలు కల్పించేందుకు అధికారులు శ్రద్ధ తీసుకోవాలి.

మరింత స్టడీ మెటీరియల్ తెప్పించాలి

- పీరప్ప, పాఠకుడు



రైల్వే ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్నాను. అప్‌డేట్ స్టడీ మెటీరియల్ కొరత ఉంది. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే వారిని దృష్టిలో పెట్టుకొని మరింత స్టడీ మెటీరియల్ తెప్పించాలి. ఆన్‌లైన్ పరీక్షల కోసం మరిన్నీ కంప్యూటర్లు మంజూరు చేయాలి. ఉన్న కంప్యూటర్ సరిపోవడం లేదు. ప్రభుత్వం శ్రద్ధ చూపాలి. ఇక్కడే ప్రిపేర్ అయ్యి కొందరు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. నిరుద్యోగులు ఇప్పుడిప్పుడే ఇక్కడకొచ్చి చదువుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు.

మోడీ పర్యటనతో ప్రయోజనం శూన్యం

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు

ప్రజాశక్తి - ఆదోని

మోడీ పర్యటన వల్ల రాష్ట్రానికి ఒరిగేదేమీ లేదని, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నోరు మెదపకపోవడం విడ్డూరంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.వెంకటేశులు మండిపడ్డారు. బుధవారం లక్ష్మణ్, వీరేష్, మణి ఆధ్వర్యంలో 'మోడీ గో బ్యాక్' అంటూ వామపక్ష నాయకులు నల్ల బెలూన్లతో నిరసన చేపట్టారు. మున్సిపల్ మైదానం నుంచి ప్రధాన రోడ్డు గూండా కోట్ల కూడలి వరకు ప్రదర్శనగా వెళ్లి నల్ల బెలూన్లు ఎగరవేసి మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వాలని గొంతెత్తిన బిజెపి 11 ఏళ్ల పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. రూ.5 వేల కోట్లు జిల్లాకు కేటాయిస్తే పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తవుతాయని తెలిపారు. జిఎస్‌టి పేరుతో దోచుకున్న రూ.55 వేల కోట్ల సొమ్మును ప్రజలకు ఇస్తే వారే సంబరాలు చేస్తారని, వివరించేందుకు మోడీ రావాల్సిన అవసరం లేదని చెప్పారు. మోడీ పర్యటన వల్ల రూ.350 కోట్ల ప్రజాధనం ఖర్చు తప్ప ప్రయోజనమేమీ లేదని తెలిపారు. నాయకులు గోపాల్, తిప్పన, సుదర్శన్, కల్లుబావి రాజు, ఎంకప్ప, విజయ్, నాగరాజు, ప్రసాద్, వెంకన్న, వీరేష్, వెంకటేష్, వీరారెడ్డి, రామాంజనేయులు, కృష్ణమూర్తి, అజీమ్ ఖాన్, శ్రీనివాసులు ఉన్నారు. **దేవనకొండ**లో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో 'మోడీ గో బ్యాక్'లో భాగంగా గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్‌లో సిపిఎం నాయకులు అశోక్ అధ్యక్షతన నిరసన చేపట్టారు. సిపిఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్, సిపిఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు, వామపక్ష నాయకులు యూసుఫ్, సూరి, బజారి, కెపి.రాముడు, సుధాకర్, కండప్ప, పాండురంగడు, హరిశ్చంద్ర, మహేంద్ర, సుభాన్, నాగేంద్రబాబు, రంగన్న, మహేష్, రామాంజి, రఫీ, శ్రీనివాసులు, విజయ్, రాము, కోదండ, భాస్కర్, సుబ్బయ్య, బలరామ్ పాల్గొన్నారు. **ఆలూరు**లోని జ్యోతి బసు భవన్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి రాస్తోరోకో చేపట్టి నిరసన తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు కెపి.నారాయణ స్వామి, సిపిఐ నాయకులు భూపేష్, సిపిఎం నాయకులు షాకీర్, మైనా, గోవర్ధన్, ఈరన్న, శేఖర్, నాగరాజు, శీనా, సిపిఐ మండల కార్యదర్శి రామాంజినేయులు, సిపిఐ నాయకులు బాషా, రాజు, గోపాల్, సిద్ధ పాల్గొన్నారు. **మంత్రాలయం** రాఘవేంద్ర సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు 'మోడీ గో బ్యాక్' అంటూ నిరసన ర్యాలీ చేపట్టారు. ఎఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, మండల నాయకులు ఎం.రాజు, సిపిఐ తాలూకా నాయకులు వై.భాస్కర్ యాదవ్, సిపిఎం నాయకులు హెచ్.జయరాజు, సిపిఎం కార్యకర్తలు అనిల్, రాజు, దానియేల్, ఎలీషా, టి.ప్రాణేష్, డి.ఆంధ్రయ్య, ఎఐవైఎఫ్ నాయకులు షేక్షావలీ, మహ్మద్ హుస్సేని, ఎం.రాహుల్, సిపిఐ నాయకులు లక్ష్మణ్ నాయక్, గాబ్రియేల్ పాల్గొన్నారు. **కోసిగి** ఆర్‌టిసి బస్టాండ్‌లో నిరసన చేపట్టారు. సిపిఎం నాయకులు వీరేష్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం, సిపిఐ నాయకులు రాముడు, గోపాల్, రాజు మాట్లాడారు. సిపిఐ, సిపిఎం నాయకులు ఓంకార స్వామి, రామకోటి, హనుమంతు, నాగేంద్ర, చిన్నన్న, వెంకటేశులు, గుర్రం వీరేష్, గోపాల్, ఉల్లిగయ్య, నరసింహులు, మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు అమీర్, ఆంజనేయులు, ఇస్మాయిల్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** సోమప్ప సర్కిల్‌లో వామపక్షాల ఆధ్వర్యంలో నల్లజెండాలు చేతబట్టి 'మోడీ గో బ్యాక్' అంటూ నిరసన చేపట్టారు. సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న అధ్యక్షత వహించారు. వామపక్ష నాయకులు గోవిందు, జి.రంగన్న, రాజు, రాజీవ్, మద్దిలేటి నాయుడు, ప్రసాద్, రాముడు, కెసి.జబ్బర్, లక్ష్మీ నరసయ్య, ఏసోబు, ఖాజా, మల్లికార్జున గౌడ్, అబ్దుల్లా, కృష్ణ, ప్రతాప్, సమీవుల్లా, నరసింహులు పాల్గొన్నారు. **ఆస్పరి**లో వామపక్ష నాయకులు రోడ్లపైకి వచ్చి నల్ల జెండాలతో నిరసన చేపట్టారు. సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో బస్టాండ్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లారు. సిపిఎం మండల నాయకులు రంగస్వామి, రామాంజినేయులు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రమేష్, సిపిఐ సీనియర్ నాయకులు ఆంజనేయ, ఉరుకుందప్ప, మల్లేష్, నాయకులు లక్ష్మన్న, నల్లన్న, బడే సాబ్, రవి, పురుషోత్తం, రాకేష్, హనుమంతు, కృష్ణ, రంగప్ప పాల్గొన్నారు. **హొళగుంద** మండలంలో నల్ల కండువాలు, నల్ల బ్యాడ్జీలతో 'మోడీ గో బ్యాక్' నినాదాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ చేరుకొని నిరసన చేపట్టారు. సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, సిపిఐ మండల కార్యదర్శి బి.మారెప్ప, కాంగ్రెస్ మండల కన్వీనర్ అమానుల్లా, పిడిఎస్‌యు మునిస్వామి, రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్.కృష్ణయ్య, సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి సవారప్ప, ఎఐటియుసి తాలూకా ఉపాధ్యక్షులు కె.రంగన్న, సలాంసాబ్, హీనహిత్, సిద్ధయ్య, గురుపద రవి పాల్గొన్నారు. **హాలహర్వి** బస్టాండ్ ఆవరణలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సిపిఎం మండల కార్యదర్శి కృష్ణ, రైతు సంఘం నాయకులు ధనుంజయ్, సిఐటియు నాయకులు విఠల్ పాల్గొన్నారు. **చిప్పగిరి** అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన చేపట్టారు. 'మోడీ గో బ్యాక్' అంటూ రైతు సంఘం నాయకులు భూపేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రంగన్న ఆధ్వర్యంలో నాయకులు నినాదాలు చేశారు. వ్యకాస తాలూకా అధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, వెంకన్న, సిద్ధప్ప, సంగయ్య, కృష్ణ, కాంత, సోము, శివ పాల్గొన్నారు.



ఆలూరులో


హొళగుండలో


ఆదోనిలో నిరసన చేపడుతున్న నాయకులు



దేవనకొండలో



ఎమ్మిగనూరులో

మోడీకి గుర్తుండేలా సభను విజయవంతం చేద్దాం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

ప్రజాశక్తి - కౌతాళం


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కర్నూలు నగరంలో జరిగే 'సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్'కు వస్తున్న ప్రధాని మోడీకి గుర్తుండి పోయేలా బహిరంగ సభను విజయవంతం చేద్దామని మాజీ మంత్రి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, మంత్రాలయం పరిశీలకులు వెంకటేశ్వర్లు, టిడిపి మంత్రాలయం ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డి కోరారు. బుధవారం కౌతాళం సమీపంలోని రాజా నగర్ క్యాంపులో నాయకులు ఉల్లిగయ్య అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బహిరంగ సభలో నాయకులు చెప్పే మాటలను విని జిఎస్‌టి ఫలాలు ప్రజలకు ఏ విధంగా అందుతాయో చెప్పాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతి గ్రామం నుంచి కూటమి నాయకులు రావాలని కోరారు.

ఎమ్మెల్యే కావాల్సిన నాయకుడు ఉల్లిగయ్య

మంత్రాలయం నియోజకవర్గంలో టిడిపికి బలమైన నాయకులు, కార్యకర్తలు ఉన్నారన్నారు. సీనియర్ నాయకులు ఉల్లిగయ్య ఎప్పుడో ఎమ్మెల్యేగా ఉండాల్సిన నాయకుడని తెలిపారు. ఈ నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థులు దురదృష్టవశాత్తు ఓడిపోవాల్సి వచ్చిందన్నారు. ఉల్లిగయ్య కుటుంబం నుంచి యువ నాయకుడు సురేష్ నాయుడు మండల అధ్యక్షుడు కావడం పార్టీ మరింత బలోపేతవుతుందని తెలిపారు. అనంతరం శ్రీలక్ష్మీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అంతకుముందే టిడిపి నాయకులు బసవరాజు, రామలింగ గజమాలతో సన్మానం చేశారు. టిడిపి మండల అధ్యక్షులు సురేష్ నాయుడు, తుంగభద్ర బోర్డు ప్రాజెక్టు ఛైర్మన్ టిప్పు సుల్తాన్, సహకార సంఘం అధ్యక్షులు వెంకటపతిరాజు, మారెప్ప, సీనియర్ నాయకులు సాయి బాబా, అడివప్ప గౌడ్, టౌన్ అధ్యక్షులు రాజానందు, వీరేష్, చౌదరి బసవరాజు, జనసేన రామాంజి, బిజెపి విజయకుమార్ పాల్గొన్నారు.

మోడీ సభను విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు




ఈనెల 16న కర్నూలు జిల్లాలో ప్రధాని జిఎస్‌టి సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి కోరారు. బుధవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి జనసమీకరణపై సమీక్ష నిర్వహించారు. పరిశీలకులుగా విచ్చేసిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణతో కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ పర్యటన ద్వారా రాయలసీమ ప్రాంతానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు.

మోడీ సభను విజయవంతం చేద్దాం

- టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ భార్గవ్ యాదవ్

ప్రజాశక్తి - నందవరం

'సూపర్ జిఎస్‌టి- సూపర్ సక్సెస్'లో భాగంగా జిల్లాలో పర్యటిస్తున్న ప్రధాని మోడీ సభను టిడిపి నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్, టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ భార్గవ్ యాదవ్ కోరారు. బుధవారం వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ జిఎస్‌టి వల్ల పేద, మధ్య తరగతి ప్రజలకు అధిక లబ్ధి చేకూరుతుందని, కేంద్రం ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టినా పేదలకు ఉపయోగకరంగానే ఉంటుందని తెలిపారు. సూపర్ జిఎస్‌టిని సూపర్ సక్సెస్ చేసి చరిత్రలో నిలిచేలా భారీ ఎత్తున పాల్గొని మోడీ సభను విజయవంతం చేయాలని కోరారు.



మోడీ సభకు తరలి రావాలి

- టిడిపి కోశాధికారి విజయ లక్ష్మి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



కర్నూలులో గురువారం జరగనున్న జిఎస్‌టి సభకు ఎమ్మిగనూరు నుంచి భారీగా జన సమీకరణ జరుగుతున్నట్లు టిడిపి పట్టణ కోశాధికారి విజయలక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి నేతృత్వంలో సుమారు 25 వేల మంది సభకు హాజరవుతున్నారని తెలిపారు. వీరిలో మహిళలే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమను అభివృద్ధి చేయాలనే సంకల్పంతోనే ఈ ప్రాంతంలో సభను ఏర్పాటు చేశారని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బదిలీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

- ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని పాఠశాలల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం ఎంఇఒ మొయినుద్దీన్‌ను ఎమ్మిగనూరులోని ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని 3వ కేటగిరీలోని వివిధ పాఠశాలల్లో వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు చూపించకపోవడం వల్ల సంబంధిత పాఠశాలల్లో బదిలీ అయి రిలీవ్ కానీ ఉపాధ్యాయుల సమస్యల గురించి చర్చించినట్లు తెలిపారు. బదిలీ అయి రిలీవ్ కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందని, సబ్‌స్టిట్యూట్‌కు సంబంధం లేకుండా బదిలీ పొందిన ఉపాధ్యాయులందరినీ వెంటనే విడుదల చేయాలని కోరారు. 3వ కేటగిరీలో వివిధ పాఠశాలల్లో ఖాళీలు చూపించనందున ఆ పాఠశాలలకు నూతన ఉపాధ్యాయులు రాలేదని, ఎంఆర్‌సి వారు సరయిన ఖాళీల వివరాలు పంపలేనందున ఇలా జరిగిందని తెలిపారు. ఎస్‌టియు నాయకులు బసవరాజు, ప్రసన్నరాజు, బాబయ్య, ఎల్లప్ప, బి.ఈరన్న, ఎస్.బసవరాజు, నాగభూషణం, రామచంద్ర, శీలప్ప, చిన్న తిమ్మన్న, రామకృష్ణ పాల్గొన్నారు.

సిజెఐపై దాడిని నిరసిస్తూ 23న 'చలో అమరావతి'

- ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ గిడ్డయ్య

ప్రజాశక్తి - ఆదోని

సిజెఐ గవాయ్‌పై దాడిని నిరసిస్తూ ఈనెల 23న 'చలో అమరావతి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బండారి గిడ్డయ్య తెలిపారు. బుధవారం ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో సమావేశం నిర్వహించారు. సిజెఐ గవాయ్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ ఈనెల 17న ఆదోని సబ్ కలెక్టర్, తహశీల్దార్ కార్యాలయం ముందు జరిగే నిరసనను విజయవంతం చేయాలని కోరారు. ఎంఎస్‌పి జిల్లా అధికార ప్రతినిధి బండారి హనుమంతు, సీనియర్ నాయకులు బాలన్న, వీరేష్ మాట్లాడుతూ... ఈనెల 23న 'చలో అమరావతి'కి ఆదోని నుంచి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఎంఆర్‌పిఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు మాదాస్ జగన్, మాజీ ప్రధాన కార్యదర్శి ఎం.కిరణ్, మండల నాయకులు తిమ్మన్న, శాంతరాజు, టౌన్ కన్వీనర్ వన్నెల మణికంఠ, కో కన్వీనర్ జిఎస్.దత్తు, సురేంద్ర, సుధాకర్, శివ, నకుల రాజు, అంజినప్ప పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చండి

- వాల్మీకి తాలూకా యువ నాయకులు మారయ్య

ప్రజాశక్తి - చిప్పగిరి



రాష్ట్రంలోని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ఎన్నికల్లో రాయలసీమ గడ్డ తిరుపతిలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన మాట ఏమైందని, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆలూరు తాలూకా వాల్మీకి యువ నాయకులు డేగులపాడు జూటూరు మారయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో వాల్మీకులు అధిక శాతం ఉన్నారని, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగంలో వెనకబడి ఉన్నారని తెలిపారు. వాల్మీలకును ఎస్టీ జాబితాలో చేర్చి వారి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కర్ణాటకలో వాల్మీకులు ఎస్టీ జాబితాలో కొనసాగుతున్నారని, ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు జిల్లాల్లో ఎస్టీలుగా ఉన్నారని, మిగతా జిల్లాల్లో బీసీలుగా మిగిలిపోవడం ఏమిటని ప్రశ్నించారు. వారిని కూడా ఎస్టీలుగా చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రధాని మాట నిలబెట్టుకోవాలని కోరారు. రాష్ట్రంలోని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో తీర్మానం చేసి కేంద్రానికి పంపినట్లు కూడా గుర్తు చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపినట్లు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వాల్మీకులపై చొరవ చూపి ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు.

టిడిపి మండల అధ్యక్షులుగా సురేష్ నాయుడు

ప్రజాశక్తి - కౌతాళం



టిడిపి మండల అధ్యక్షులుగా సీనియర్ నాయకులు గోతుల దొడ్డి ఉల్లిగయ్య తనయుడు సురేష్ నాయుడు నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను అధిష్టానం విడుదల చేసిందని టిడిపి మంత్రాలయం ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. బుధవారం సురేష్ నాయుడు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, టిడిపి ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి కార్యకర్తకూ అందుబాటులో ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE::ADONI
I.P.NO: 39 /2024

BETWEEN:
P.Lal khan. ...Petitioner
V/s
1.Kuntanal Shivanna & 5others. ...Respondents

GENERAL NOTICE

Where as the above petitioner has filed an appeal/petition U/S 10 of provincial Insolvency Act to declar petitioner as Insolvent. Hence anybody has got any wants, any objection with regard to above petition. The said suit is posted to 17/10/2025 for your appearance and answer the said petition wants any objection. You will have to appear before the above said court at 10.30 am or through a pleader and answer the same. If you failed in appearance the matter may be decided as Ex-parte.

Advocate for the petitioner
P.Dawood Basha,
Advocate, Adoni.
Cell No:8618077329.

ANDHRA PRADESH STATE WAQF TRIBUNAL
3rd & 4th Floor, 'S' Towers, D.No.43-122, 5th Lane, N.R.Peta, Kurnool
Landline No.08518-224691, E.Mail: apstatewaqftribunal1997@gmail.com

Procurement Notice No.1/ESTT/APSWT/Outsourcing/2025-2026

The Tribunal Invites Tenders from reputed and experienced outsourcing Agencies in Kurnool District for providing (1) Sweeper on outsourcing Basis as per G.O.Ms.No.151 dated 08-08-2016 & G.O.Ms.No.7 dated 17-01-2022 of Finance (HR.1) Department. The last date of receipt of tender is 30-10-2025. For details visit the above Office Address.

Sd/- x x x x
Special Sessions Court for Trial Cases against Women -Cum-VII Additional District & Sessions Judge, Kurnool.
Dated: 15-10-2025 **Chairman-FAC**, A.P. State Waqf Tribunal, Kurnool.

ప్రధాని మోడీ సభ సర్వం సన్నద్ధం

-అన్ని ఏర్పాట్లు పూర్తి -మంత్రులు

-కర్నూలులో ప్రధాని పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రధాని మోడీ బహిరంగ సభ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మంత్రులు అచ్చన్నాయుడు, నారాయణ, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. కర్నూల్ నగర శివారులోని నన్నూరు సమీపంలో జరుగుతున్న ప్రధాని మోడీ బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రులు పరిశీలన చేశారు. అక్కడే కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు. మంత్రి అచ్చన్నాయుడు మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు అత్యంత శ్రద్ధగా, సమన్వయంతో పూర్తి చేశామన్నారు. ప్రతి శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు, కార్యకర్తలు ఒకే బృందంలా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ నియంత్రణ నుండి సభా ప్రాంగణం వరకు అన్ని అంశాలను సమగ్రంగా పర్యవేక్షించాలన్నారు. సూపర్ జిఎస్‌టి – సూపర్ సేవింగ్స్ సభ దేశ ఆర్థికాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలను ప్రజల ముందుంచే వేదిక అన్నారు. ప్రపధానమంత్రి ప్రజలతో నేరుగా మమేకమవుతారన్నారు. అందువల్ల ఈ సభను చారిత్రాత్మకంగా మార్చాలన్నారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రజల్లోకి వెళ్లి సభ విజయవంతం కావడంలో కీలక పాత్ర వహించాలన్నారు. సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రధాని పర్యటన రాష్ట్రానికి మరో కొత్త అవకాశాల ద్వారాలు తెరుస్తుందన్నారు. ఈ కార్యక్రమం కేవలం ఒక సభ కాదని, ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి యాత్రకు నూతన దిశా నిర్దేశం చేసే ఘట్టం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి, ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఎఎస్ అధికారి వీరపాండియన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, ఐఎఎస్ అధికారి గణేష్ కుమార్ లు ప్రధాన మంత్రి ఏర్పాట్లను పరిశీలించారు.



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

అబ్దుల్ కలాం జీవితం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జీవితం స్ఫూర్తిదాయకమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాలలో బుధవారం భారతరత్న డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేశారు. ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం చాలా పేదరికంలో పుట్టాడని ఆయన ముందుగా ఆర్మీలోకి వెళ్లాలని అనుకున్నారన్నారు. అది కుదరకపోవడంతో డిఫెన్స్‌లో చేరవలసి వచ్చిందని అన్నారు. మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పిలవబడే అబ్దుల్ కలాం ఎన్నో కష్టనష్టాలను ఓర్చి మన దేశాన్ని అనుబాంబులు కలిగిన దేశంగా పిలవబడే విధంగా ఎంతో కషి చేశారన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్, సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం రచించిన వింగ్స్ ఆఫ్ ఫైర్ అనే పుస్తకం చదివితే ఆయన ఏమిటో మనకు తెలుస్తుందని అన్నారు. ఆర్థిక శాఖ అధ్యాపకులు డాక్టర్ ఎల్లా కృష్ణ అతిథులను సభకు పరిచయం చేశారు. సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.ఆర్ ప్రసాద్ రెడ్డి, క్లస్టర్ యూనివర్సిటీ డీన్‌లు అక్తర్ భాను, మహమ్మద్ వాయిజ్, మైనార్టీ మోర్చా స్టేట్ ప్రెసిడెంట్ సయ్యద్ బాష, స్టేట్ జనరల్ సెక్రెటరీ మైనార్టీ మోర్చా ఇన్చార్జి నాగోతు రమేష్ నాయుడు, ఎస్‌సి మోర్చా స్టేట్ ప్రెసిడెంట్ పనతల సురేష్, జిల్లా అధ్యక్షులు బాపురం రామకృష్ణ, జిల్లా నాయకులు, సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మైపర్‌లో ఎపిజె అబ్దుల్ కలాం జన్మదిన వేడుకల

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

కర్నూలు,నగరంలో బి– క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి బుధవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ , లెక్చరర్స్ అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

మైపర్‌లో ఎపిజె అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలు

కర్నూలు నగరంలోని ఏ క్యాంపులోని మైపర్ పర్ ఫార్మసీ కళాశాలలో బుధవారం భారత మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్‌కలాం జన్మదినాన్ని పురస్క రించుకొని అబ్దుల్‌కలాం చిత్రపటానికి పూలమాలతో అలంకరించారు. ఎపిజె అబ్దుల్ కలాం జీవిత విశేషాలు, వివిధ సేవలను భారతదేశానికి అభ్యున్నతికి వివిధ రకాలుగా కృషి చేశారని విద్యార్థులకు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రాజ్‌కుమార్ వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ కాసర్లసురేష్, ప్రశాంత్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపల్

బాలింతలు, గర్భిణులపై ప్రత్యేక దృష్టి

-రాష్ట్రీయ పోషణ మా కార్యక్రమంలో అధికారులు

ప్రజాశక్తి-క్రిష్ణగిరి : వెల్దుర్తి ప్రాజెక్టు క్రిష్ణగిరి మండలంలో పోషణ మా కార్యక్రమంలో భాగంగా ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మా ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. వెల్దుర్తి సిడిపిఒ లుక్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ నబిసాహెబ్ , శీరాములు, ,గురుస్వామి, సర్పంచి దామోదర్ నాయుడు, హెల్త్ సూపర్వైజర్ గజేంద్ర, ఎంఒఒ, ఎంపిడిఒ మోహన్ కుమార్ , ఎఒ రామస్వామి , హెల్త్ సూపర్వైజర్ పద్మావతి అంగన్వాడి అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ ముఖ్య అతిథులుగా పాలొన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భవతులకు, బాలింతలకు ప్రీస్కూల్ పిల్లల తల్లులకు పేరెంట్స్‌కు 1000 డే స్ కేర్ గురించి వెల్దుర్తి ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఒ లుక్ సూపర్వైజర్స్ పద్మావతమ్మ, సరస్వతమ్మ శ్రీదేవి, సునీత, సుగుణ , వెల్దుర్తి ప్రాజెక్ట్ అంగన్వాడి కార్యకర్తలు అందరూ పాలొన్నారు. సిడిపిఒ లుక్ మాట్లాడుతూ ఆకుకూరలు,కూరగాయలు,చిరుధాన్యాలు ప్రతిరోజు భోజనంలో భుజించాలన్నారు. ఆరు నెలలలోపు పిల్లలకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలలు తర్వాత అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి ఏడోనెల నుండి బిడ్డకు ఇవ్వాల్సిన అదనపు ఆహారం గురించి బాలామృతం ఏ విధంగా పెట్టాలనే విషయం గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య తనిఖీలు, ఐరన్, పండ్లు, ఆకుకూరలు కూరగాయలు ప్రతిరోజు భుజించాలని తల్లులకు తెలిపారు. బాల్యవివాహాలు చేస్తే కలిగే నష్టాల గురించి , రక్తహీనతతో ఉన్న గర్భిణీలకు ఎలాంటి ఆహారం తీసుకోవడం వలన వారి ఆరోగ్యం మెరుగుపరుస్తుందో చక్కగా వివరించారు. ఇంటింటికి వెళ్లాక మీ భర్తలకు ఈ విషయాలన్నీ తెలియజేయాలని లుక్ సార్ , సూపర్వైజర్లు తెలిపారు. అంగన్వాడీ టీచర్లు సుజాత, చాందిని, షాహిదా, సురేఖ, లక్ష్మీ కిషోర్, సుశీలమ్మ, విజయలక్ష్మి, సునీత, హరిత, యశోద, పుష్పవతి, రేణుక, షమీన, ఈదమ్మ వరలక్ష్మి, సంధ్య, శిరీష,, గర్భిణీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంధాలయాన్ని సందర్శించిన చైర్మన్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్.

ఎపి రాష్ట్ర పౌర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ జి. కోటేశ్వరరావు జిల్లా గ్రంధాలాయాన్ని బుధవారం సందర్శించారు. ఆయన పుస్తక , పత్రికల, కంప్యూటర్ విభాగాలను పరిశీలించారు. గ్రంధాలయాన్ని మొత్తం కలియతిరిగి ఆయా సెక్షన్ల పని తీరును తెలుసుకొని సూచనలు ఇచ్చారు. విద్యార్థులతో ,పాఠకులతో గ్రంధాలయంలో వసతులు, పుస్తకాలు , మంచి వసతి గల పర్నీచరు తో సహా సిబ్బంది సహకారాన్ని విచారిస్తూ మా ప్రభుత్వం విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తున్నామని, ప్రజలకు మంచి జరిగేలా పథకాలతో ప్రజల ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నదని తెలిపారు. పోటీ పరీక్షలకు సంబందించిన లేటెస్ట్ వర్షన్లను త్వరలోనే అందజేస్తామన్నారు. గ్రంధాలయ సిబ్బంది నిర్వహణ బాగుందన్నారు. గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కె. ప్రకాష్ ఆధ్వర్యంలో జి. కోటేశ్వరరావు విద్యార్థులతో,పాఠకులతో,గ్రంధాలయం సిబ్బంది తో కలిసి మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ లైబ్రేరియన్ వి. పెద్దక్క, అసిస్టెంట్ లైబ్రేరియన్ వజ్రాల గోవిందరెడ్డి, లైబ్రేరియన్ లు ఎస్.బాష, పద్మావతమ్మ,రేణుక, ఈశ్వరమ్మ, ఆఫీషు సిబ్బంది,ఎన్. మగ్బుల్ బాష, ఆర్ఎస్.రాజు, సుదర్శన్, సువర్ణమ్మ, నాగభాస్కర్ తదితరులు విద్యార్థులు,ప్రజలు,పాఠకులు పాల్గొన్నారు.



రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడుగా హృదయ రాజు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అఖిలభారత విద్యాహక్కుల వేదిక రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా హృదయ రాజు ఎన్నికయ్యారు. జాతీయస్థాయిలో పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్లో జరిగిన అఖిలభారత విద్యా హక్కుల వేదిక జాతీయ కౌన్సిల్ సమావేశంలో ఆంధ్ర రాష్ట్రంలోని తరపున ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి. హృదయరాజూ జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక అవ్వడం పట్ల ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇస్మాయిల్ , మరి ఆనందం హర్షం తెలిపారు.

అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవ వేడుకలు

ప్రజాశక్తి -కోడుమూరు

మండల కేంద్రమైన గోరంట్ల గ్రామంలో 4 వ అంగన్వాడీ కేంద్రం నందు సూపర్వైజర్ మల్లేశ్వరమ్మ ఆధ్వర్యంలో 8వ రాష్ట్ర పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మల్లేశ్వరి మాట్లాడుతూ మాసోత్సవాల వల్ల తల్లులు తమ ఆహార అలవాట్లను మార్చుకొని ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తున్నారని తెలిపారు. గర్భవతులు సమతుల ఆహారం తీసుకోవాలని ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డలు పౌష్టికంగా పెరుగుతారని వివరించారు. గర్భవతులు, బాలింతలు చిరుధాన్యాలతో పోషణ విలువలు పెంచుకోవాలన్నారు. గ్రామంలో చౌకగా దొరికే ఆకుకూరలు ఎక్కువగా వినియోగించుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే కిట్లు, గుడ్లు గర్భవతులు, బాలింతలు మూడు నుండి ఆరేళ్ల లోపు పిల్లలకు పోషక ఆహారాలు సమృద్ధిగా దొరుకుతాయని వివరించారు. బాలికలు, పిల్లలకు ఆటపాటలతో విద్యనందిస్తూ కిషోర్ బాలికల సంరక్షణ పట్ల తల్లులు ప్రత్యేక జాగ్రత్త పాటించాలన్నారు. అంగన్వాడీ టీచర్లు ఫాతిమా, లక్ష్మీదేవి, రాధా, ప్రమీల, ఉమా అంగన్వాడి కేంద్రంలోని పిల్లలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయా పాల్గొన్నారు



మాట్లాడుతున్న ఎ.సూర్యప్రకాశ్‌రెడ్డి

రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తానని హామీ ఇవ్వాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎ. సూర్య ప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో రైతాంగం సమస్యలు పరిష్కారమై సస్యశ్యామలంగా ఉండాలంటే కొంత వరకు మనకు వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందకతీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉల్లి టమోటా పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు బతుకన్న, కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కె. రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.



శరీర నిర్మాణ శాస్త్రంలో పట్టు సాధిస్తే మంచి భవిష్యత్తు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

యువ వైద్యులు శరీర నిర్మాణ శాస్త్రంలో మంచి పట్టు సాధిస్తే రోగనిర్ధారణ, చికిత్సలో మంచి ఫలితాలు సాధిస్తారని కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ అన్నారు. ఈనెల 15 ప్రపంచ అనాటమీ దినోత్సవం సందర్భంగా మెడికల్ కాలేజీలోని న్యూ లెక్చరర్ గ్యాలరీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి వైద్యుడు తొలుత శరీర నిర్మాణ శాస్త్రాన్ని తెలుసుకుంటేనే వైద్యరంగంలో ముందుకు వెళ్లగలడని అన్నారు. ప్రపంచ ఆధునిక మానవ శాస్త్ర నిర్మాణ స్థాపకుడు ఆంథ్రియాస్ వేసాలియస్ మరణించిన వారోత్సవాన్ని పురస్కరించుకొని ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ అనారమీస్ట్స్ (ఐఎఫ్ఎఎ) 'గ్లోబల్ పర్‌స్పెక్టివ్స్ ఆఫ్ అనాటమిని'2025 సం. థీమ్ ప్రకటించిందని ఆమె తెలిపారు. విద్యార్థులు ప్రత్యేకంగా శరీర అంతర్గత నిర్మాణాలను బాడీ పెయింటింగ్స్‌లో చూపిన విధానం చక్కగా వుందని, రంగులతో వేసిన విధానం బాగుందని కొనియాడారు. బాడీ పెయింటింగ్, శరీర అంతర్గత బాగాల ఆర్ట్ పోటీలకు న్యాయనిర్ణేతలుగా ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ సాయి సుధీర్, కమ్యూనిటీ విభాగపు అధిపతి డాక్టర్ సుధాకుమారి వ్యవహరించారు. అసోసియేట్ ప్రొఫెసర్ మనోజ్ కుమార్, పిజి డా. రషీద్ పాల్గొన్నారు.